

# నల్లగొండ సత్యనిష్ఠ

నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి భువనగిరి

27 మంగళవారం అక్టోబర్ 2026 పేజీలు: 3


## నారాయణ స్కూల్ విద్యార్థులకు కెరీర్ ఓరియంటేషన్ కార్యక్రమం





**నల్గొండ-అక్టోబర్ 26 (సత్య నిష్ట):** పట్టణంలోని శుభం కన్వెన్షన్‌లో నారాయణ నల్గొండ జోన్ పదవ తరగతి విద్యార్థులకు కెరీర్ ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన నారాయణ కళాశాల కోర్ డీన్ వెంకటరెడ్డి, డీన్లు వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ రెడ్డి, పద్మారాణి పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు సరైన ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. తమ తమ ఆసక్తులకు అనుగుణంగా సరైన రంగాన్ని ఎంచుకొని అందుకు తగిన విధంగా కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్స్ డీజీఎం వెంకట రమణ రెడ్డి, ఏజీఎం శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్స్ దివ్య రెడ్డి, సైదులు, నరేష్ మరియు విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సన్నబియ్యం అక్రమ తరలింపుపై రేషన్ డీలర్‌పై ఫిర్యాదు

- **ఆరోపణలు నిజమైతే క్రిమినల్ కేసు నమోదు..**
- **సివిల్ సప్లైఅధికారులకు సీరియస్ గా ఆర్డీఓ ఆదేశాలు..**

**సత్యనిష్ఠ,మిర్యాలగూడ, అక్టోబర్ 26:** పేదల కోసం ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అందిస్తున్న సన్నబియ్యం పక్కదారి పడుతోందా..? రేషన్ దుకాణాల ద్వారా లబ్ధిదారులకు చేరాల్సిన బియ్యం అక్రమంగా తరలిస్తున్నారనే ఆరోపణలు దామరచర్ల మండలంలో తీవ్ర చర్చకు దారితీశాయి. మండలంలోని తేట్టకుంట గ్రామపంచాయతీ పరిధికి చెందిన రేషన్ డీలర్ ఆలంపల్లి చామంతి ప్రస్తుత గ్రామ పంచాయతీ సర్పంచ్ సన్నబియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్నట్లు గ్రామస్తులు గుర్తించి, పట్టుకున్న బియ్యాన్ని సంబంధిత అధికారులకు అప్పగించినట్లు ఫిర్యాదుదారు పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై తగిన చర్యలు తీసుకోవడంలో అధికారులు జాప్యం చేస్తున్నారనే ఆరోపణల నేపథ్యంలో మంగళ్ దుబ్బ తండకు చెందిన



ధీరావత్ శ్రీను నాయక్ మిర్యాలగూడ ఆర్డీఓ రమణారెడ్డికి సోమవారం ఫిర్యాదు చేశారు.

ప్రభుత్వం పేదలకు ఉచితంగా అందిస్తున్న సన్నబియ్యం అక్రమంగా పక్కదారి పడితే, దాని వల్ల నిజమైన లబ్ధిదారులు నష్టపోయే అవకాశం ఉందని అంతేకాకుండా గ్రామపంచాయతీ ఎన్నికల్లో తనకు ఓట్లు వేయనందున నేను రేషన్ బియ్యం ఇవ్వనంటూ గ్రామస్తులపైన దురుసుగా మాట్లాడడం చేసేదని ఫిర్యాదుదారు పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి అక్రమ తరలింపు జరిగినట్లు నిర్ధారణ అయితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

ఫిర్యాదుపై స్పందించిన ఆర్డీఓ రమణారెడ్డి వెంటనే విచారణ చేపట్టాలని సివిల్ సప్లై అధికారులను ఆదేశించిన ఆర్డీఓ ఆరోపణలు విచారణలో వాస్తవమని తేలితే సంబంధిత రేషన్ డీలర్‌పై క్రిమినల్ కేసు నమోదు చేయ డంతో పాటు నిబంధనల ప్రకారం తదుపరి చర్యలుతీసుకోవాలని ఆదేశించినట్లు తెలుస్తోంది.

**పేదల బియ్యంపై అక్రమాలకు చెక్ పడేనా..?**

ప్రభుత్వం పేదల కోసం కేటాయించిన రేషన్ బియ్యం పక్కదారి పడుతుందనే ఆరోపణలు నిజమైతే, ఇది సాధారణ విషయం కాదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. రేషన్ బియ్యం అక్రమ రవాణాపై అధికారులు ఎంత వేగంగా విచారణ పూర్తి చేస్తారు..? ఆరోపణలు నిజమని తేలితే బాధ్యులపై ఎలాంటి చర్యలు తీసుకుంటారు..? అనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

## అఖిలభారత 36వ రైతు మహాసభలు జయప్రదం చేయండి



**సత్యనిష్ఠ-ఆర్‌సి హుజూర్నగర్:** వీర తెలంగాణ పోరాటాల పురిటి గడ్డ నల్లగొండలో జరిగే అఖిల భారత 36 రైతు మహాసభను జయప్రదం చెయ్యాలి అని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎస్ కె యాకుబ్ కోరారు సోమవారం మండల పరిధిలోని కీతవారిగూడెం గ్రామంలో సుందరి భిక్షమయ్య భవన్లో బి అర్జున్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లడుతూ నవంబర్ 15 నుండి 18 వరకు వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలో నెట్ ఎందుకు కేంద్ర ప్రభుత్వం చేసుకున్న ఒప్పందం దేశ స్వతంత్రాన్ని సర్వభూమ మతాన్ని తాకట్టు పెట్టే విధంగా ఉన్నదని దీనికి వ్యతిరేకంగా వ్యవసాయ రంగం రక్షణ కోసం ఏఐఎస్కే నిరంతరం ఉద్యమాలు సాగిస్తున్నదని కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన రైతు వ్యతిరేక మూడో చట్టాలకు వ్యతిరేకంగా పెద్దయ్యే వరకు జరిగిన సంబరశీల పోరాటంలో ఏఐకేఎస్ కీలకపాత్ర పోషించిందని అన్నారు ఢిల్లీలో రైతు ఉద్యమాన్ని ఐరవైంప చేసే సందర్భంగా కేంద్ర ప్రభుత్వం రైతాంగానికి రాతపూర్వకంగా ఇచ్చిన హామీలు అమలు కోసం ఐక్య పోరాటాలు నడుపుతున్నదని అలాగే కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన విద్యుత్ ప్రవహిత కరుణకు వ్యవసాయ రంగం కార్పొరేట్ కర్తకు వ్యతిరేకంగా రైతులను సమీకరించి పోరాటం చేస్తున్నారని అన్నారు తెలంగాణ రాష్ట్రంలో బీడు భూములకు సాగునీరు అందించే ప్రాజెక్టుల కోసం పూడు భూములకు పట్టాలు కౌలు రైతులకు న్యాయం చేయాలని కొంత రుణాలు అందించాలని కోరారు నీటికీ రుణమాఫీ కాక రైతులు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారని అన్నారు ఈ మహాసభల జయప్రదానికి విరిగా విరాళాలు ఇచ్చి సహకరించాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తుమ్మల సైదయ్య రైతు సంఘం నాయకులు మండల కార్యదర్శి ఎనాల సోమయ్య అధ్యక్షులు రాయిరాల శ్రీనివాస్ మాజీ ఎంపీటీసీ సుశీల మరో మాజీ ఎంపిటిసి జుట్టుకొండ కలమ్మ దోసపాటి భిక్షం అంబటి బిక్షం దోసపాటి సుధాకర్ మండవ సైదులు గుండెబోయిన సముద్రం రాము పాల్గొన్నారు.

## ఖమ్మం-వరంగల్-నల్గొండ పట్టభద్రుల ఓటర్ నమోదు

**కోదాడ - అక్టోబర్ (సత్యనిష్ఠ)** ఖమ్మం-వరంగల్-నల్గొండ పట్టభద్రుల ఓటర్ నమోదుకార్యక్రమంలో భాగంగా కోదాడ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఆదేశానుసారం నడిగూడెం, బృందావనపురం, వేణు గోపాలపురం, చెన్న కేశవపురం, కరివిరాల గ్రామాలలో నడిగూడెం మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పల్లా నర్సిరెడ్డి మాట్లాడుతూ నిరుద్యోగులకు ఉద్యోగులకు యువతకు మాయమాటలు చెప్పి అలవిగాని హామీలు ఇచ్చి ప్రభుత్వం లోకి వచ్చిన తరువాత ప్రభుత్వాన్ని నిలదీస్తే ఎంట్రీన్ తాగి చావండి ఇంజనీరింగ్ చేసిన వారికి ఇంగ్లీషులో లెటర్ రాయడం రాదు, యువత తప్పుడు దోవలో నడుస్తుంది అని ఎద్దేవా చేస్తూ హేళన



చేస్తూ తీవ్ర అవమానాలకు గురి చేస్తుందని రైతులను, మహిళలను, యువతను అన్ని రంగాల వారిని మోసం చేసి తీవ్ర ఆందోళనకు గురి చేస్తుందని రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిందని ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలంటే ఎమ్మెల్సీ ఓటరు నమోదు ఎక్కువ మొత్తంలో చేసి ఎమ్మెల్సీ ఎలక్షన్లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఓడించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో మండల సమన్వయ కమిటీ సభ్యులు అనంతుల ఆంజనేయులు, గార్లపాటి శ్రీనివాసరెడ్డి, మారుతి ఉపేందర్, కూరాకుల కృష్ణమూర్తి, గ్రామ శాఖ అధ్యక్షులు భువనగిరి ఉపేందర్, కాసాను ఉపేందర్, బి వెంకన్న, విజయ్ బాబు, సురేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు పోటు ప్రసాద్, కొల్లు పాపారావు, జలీల్, కాసాని సతీష్, దున్న ప్రవీణ్, లక్ష్మీనరసింహారెడ్డి, కృష్ణారెడ్డి, పిచ్చయ్య, మారుతి ప్రసాద్, మేకల వీరబాబు, శివ కృష్ణ, సుదీప్, జానీ పాషా, సైదారావు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ గ్రీవెన్స్ డేలో ఫిర్యాదుల పరిశీలన



**మిర్యాలగూడ, అక్టోబర్ 26, సత్య నిష్ఠ:**జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన పోలీస్ గ్రీవెన్స్ డేలో ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ సుమారు 45 ఫిర్యాదులను పరిశీలించారు. బాధితులతో స్వయంగా మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు.భూ వివాదాలు, కుటుంబ సమస్యలు, ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన ఫిర్యాదులపై సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# ఉద్యమ కారుల హామీల అమల్లో రేవంత్ రెడ్డి ప్రభుత్వం విఫలం



సత్యనిష్ట-ఆర్‌సి హుజుర్నగర్ : తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమించిన ఉద్యమకారులను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని వాటి అమల్లో సర్కారు విఫలమైందని టి యు జేఏసీ( తెలంగాణ ఉద్యమకారులు) జిల్లా నాయకులు రామ్ సైదులు అన్నారు. సోమవార ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇల్లు ముట్టడి కై వెళ్తున్న మలిదశ తెలంగాణ ఉద్యమకారులను అక్రమ అరెస్టు చేయడం బాధాకరం అన్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ 2023 ఎన్నికల ప్రచారంలో ప్రతి ఉద్యమకారుడికి 250గజాల ఇంటి స్థలం మరియు ఇల్లు ,ఉద్యమకారులకు పింఛను 25 వేల రూపాయలు అదేవిధంగా ఉచిత బస్సు పాసు ఉద్యమకారుల పిల్లలకు ఉద్యోగాలలో ప్రత్యేక రిజర్వేషన్ ,ఉద్యమకారులకు ఆరోగ్య భద్రత తో కూడిన ఒక కార్డును ఇస్తానని, అదేవిధంగా తెలంగాణ ఉద్యమంలో అమరులైన మలిదశ ఉద్యమకారుల కుటుంబాలకు 25 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం, ప్రభుత్వ ఉద్యోగం, అందిస్తానని హామీలు ఇచ్చి అధికారం వచ్చి దాదాపు మూడు సంవత్సరాలు అవుతున్న ఆ హామీలను నేటికీ నెరవేర్చలేదని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తమ యవ్వనాన్ని ,ఉద్యోగాలను, భవిష్యత్తును, కుటుంబాలను వీడి ,ప్రాణాలను పణంగా పెట్టి పోరాడి రాష్ట్రాన్ని సాధించుకుంటే .ఉద్యమకారుల గోడు పట్టించుకునే నాథుడే లేడు అన్నారు. ఏనాడు ఉద్యమకారులు పదవుల కోసం పోరాడలేదని ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసమే పోరాటం చేస్తే కనీస గుర్తింపు లేకపోవడం తో విచారం వ్యక్తం చేశారు . హామీలు అమలుపై ఉద్యమం చేయడానికి సిద్ధపడితే అరెస్టులు చేస్తున్నారని . ఉద్యమకారులకు అరెస్టులు, కేసులు కొత్తవి కాదని వారు తెలిపారు.ఈ ప్రభుత్వం వెంటనే స్పందించి ఉద్యమకారులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలుపరచకపోతే మరోసారి ఉద్యమకారుల సత్తా ఏంటో చూపిస్తామని వారు అన్నారు. ఇట్టి కార్యక్రమంలో మలిదశ ఉద్యమకారులు హుజూర్నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్లు పిడమర్తి అంజి ,గూగు లోతు హైమ నాయక్, అనంత చంద్రయ్య, నందిపాటి ప్రభాకర్, బచ్చలకూరి కోటయ్య, గుండు రమేష్, చింతమల వర కుమార్, గుండు వీరబాబు, వేములూరు నాగేంద్ర చారి, గోపాల్ దాస్ హుస్సేన్, అమర్ గాని లక్ష్మణ్, చింతమల అశోక్, నరేందర్ నాయక్,

## జడ గంగయ్య యాదవ్ దశదిన కర్మ కార్యక్రమం

### నివాళులర్పించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



సత్యనిష్ఠ,మిర్యాలగూడ, అక్టోబర్ 26: వేములపల్లి మండల కేంద్రంలో టీడీపీ నాయకులు, మాజీ సర్పంచ్ జడ రాములు యాదవ్ తండ్రి కీ.శే. జడ గంగయ్య యాదవ్ దశదిన కర్మ కార్యక్రమంలో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొని చిత్రప టానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతి ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకు లు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# సమాజ సేవకుడికి దక్కిన "అరుదైన గౌరవం"..

- డా. మునీర్ కు లయన్స్ క్లబ్ సభ్యునిగా బాధ్యతలు అందజేత .
- అందజేసిన లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ కొల సైదులు ముదిరాజ్..



**సత్యనిష్ఠ,మిర్యాలగూడ, అక్టోబర్ 26 :** స్థానికంగా గత ముప్పై సంవత్సరాలనుండి పేద ప్రజలకు అతి తక్కువ ఖర్చు తో ప్రాథమిక వైద్యసేవలని అందిస్తూ పలు రకాల సేవా కార్యక్రమాలతో అందరివాడు గా గుర్తింపు పొందిన డా. మునిర్ అహ్మద్ షరీఫ్ కి మరో అరుదైన గౌరవం లభించింది. ప్రపంచవ్యాప్తంగా లయన్స్ క్లబ్ సేవ కార్యక్రమాల ద్వారా అగ్రస్థానంలో ఉంది. లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ కోల సైదులు ముదిరాజ్ డా. మునిర్ అహ్మద్ షరీఫ్ సేవలని గుర్తించి వారిని లయన్స్ క్లబ్ సభ్యత్వం తో సభ్యులు గా చేర్చి వారికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా డా. మునిర్ అహ్మద్ షరీఫ్ మాట్లాడుతూ.. మా అమ్మ నాన్న స్పూర్తితో గత ముప్పై సంవత్సరాలనుండి నా పరిధిమేరకూ సేవ కార్యక్రమాలు చేయడం మీ అందరి అభిమానం ఆశీస్సులు పొందటం నా అదృష్టంగా భావిస్తున్నాను లయన్స్ క్లబ్ వారు నా మీద నమ్మకంతో నాకు ఈరోజు ఇచ్చిన గుర్తింపు నా దృష్టిలో చాల గొప్పది సమాజం మనకేం ఇచ్చింది అని కాకుండా సమాజానికి మనమేం చెయ్యగలం అనే సంకల్పం తో జనమైత్రి ఫౌండేషన్ స్థాపించి రెండు తెలుగు రాష్ట్రలలో వివిధ రకాల సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్న తరుణంలో లయన్స్ క్లబ్ సభ్యునిగా నా భాధ్యత మరింత పెరిగింది నాకు ఈ అపూర్వ అవకాశం కల్పించిన మిర్యాలగూడ లయన్స్ క్లబ్ లయన్స్ సభ్యులు అందరికి పేరు పేరున హృదయ పూర్వక ధన్యవాదములు తెలుపుకుంటున్నాను అన్నారు.

## సేవా కార్యక్రమాల్లో పోలీసులు ముందుండాలి: ఎస్పీ నరసింహ



**సూర్యాపేట, అక్టోబర్ 26, సత్యనిష్ఠ:** పోలీసు అమరవీరుల సంస్మరణలో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ నరసింహ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఎస్పీ స్వయంగా రక్తదానం చేసి ప్రారంభించారు. ప్రజా సేవలో పోలీసులు ముందుంటారని, రక్తదానం ప్రాణదానమని ఆయన అన్నారు. తలసేమియా, సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులైన పిల్లల కోసం ఖమ్మంకు చెందిన స్వచ్ఛంద సంస్థ రక్తాన్ని సేకరించింది. 150 మందికి పైగా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ నరసింహ, అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, డీఎస్పీ నరసింహచారి, సీఐలు నాగేశ్వరరావు, రామారావు, శివకుమార్, రాజశేఖర్, వెంకటయ్య, ఆర్ఐలు ప్రవీణ్, ప్రవీణ్ కుమార్, జానయ్య, ఎస్ఐలు, పోలీసు సంఘం అధ్యక్షులు రమేష్, సెక్రటరీ కిరణ్, సంఘం సభ్యులు, ఆటో యూనియన్ సభ్యులు, స్థానిక పౌరులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జ్ఞానంతోనే మనిషి జీవితంలో మార్పు :కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**సూర్యాపేట-అక్టోబర్ 26, సత్యనిష్ఠ:**జ్ఞానంతోనే మనిషి జీవితంలో గొప్ప మార్పు సాధ్యమవుతుందని, మహర్షి వాల్మీకి జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. సూర్యాపేట కలెక్టరేట్ సమావేశ మందిరంలో వాల్మీకి జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, జ్ఞానాన్ని ఆచరణలో పెట్టినప్పుడే మార్పు సాధ్యమవుతుందని, వాల్మీకి జీవితం నుంచి కరుణ, దయ వంటి విలువలను నేర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.హరి సింగ్, డీఆర్‌ఓ ప్రేమ్ రాజ్, బీసీ వెల్ఫేర్ అధికారి విశాల్, డీఎంహెచ్‌ఓ పెండెం వెంకటరమణ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## కొండమల్లేపల్లి విద్యుత్ కార్యాలయంలో పందుల స్వైరవిహారం



**కొండమల్లేపల్లి, అక్టోబర్ 26, సత్యనిష్ఠ:** కొండమల్లేపల్లి మండలం లోని కరెంట్ డీఈ కార్యాలయంలో పందులు స్వైర విహారం చేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తు న్నారు. విద్యుత్ అంతరాయ పనుల మీద కార్యాలయానికి వచ్చే ప్రజలకు పందుల వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా సిబ్బంది స్పందించడం లేదని వాపోతున్నారు. ఈ విషయాన్ని డీఈ దృష్టికి తీసుకెళ్తే "నేను కాపలా కాయాలా" అంటూ వ్యంగ్యంగా మాట్లాడుతున్నారని ఆరోపిస్తున్నారు. దీంతో ప్రభుత్వ అధికారులపై ప్రజలకు గౌరవం పోతోందని, జిల్లా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## వితంతు పెన్షన్‌ను లబ్ధిదారురాలికి అందజేత

- మిర్యాలగూడకు పెన్షన్ మార్పిడి..
- అందజేసిన బీఆర్ఎస్ పార్టీ 6వ వార్డు ఇంచార్జ్ భూక్య రాంబాబు
- కృతజ్ఞతలు తెలిపిన పెరికేటి లక్ష్మి



**సత్యనిష్ఠ,మిర్యాలగూడ అక్టోబర్ 26:**పెరికేటి లక్ష్మి భర్త బ్రహ్మ చారి (లేట్) 2017లో నాగార్జునసాగర్ హిల్ కాలనీలో తాత్కాలిక చిరునామాతో ప్రభు త్వ వితంతు పెన్షన్‌మంజూ రైంది. అయితే అప్పటి నుంచి ఆమె పట్టణంలోని 6వ వార్డు ఇందిర మ్మ కాలనీలో నివాసం ఉంటున్నప్పటికీ, ప్రతి నెల పెన్షన్ తీసుకోవడానికి నాగార్జునసాగర్ హిల్ కాలనీకి వెళ్లాల్సి వచ్చేది. దీంతో ఆమె తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్య ను 6వ వార్డు బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ భూక్య రాంబాబు దృష్టికి తీసుకెళ్లగా, ఆయన స్పందించి పెన్షన్‌ను నాగార్జున సాగర్ నుంచి మిర్యాలగూడకు మార్పించేందుకు కృషి చేశారు. ఈ క్రమంలో పెన్షన్ మార్పిడి పూర్తికావడంతో ఈరోజు లబ్ధిదారురాలికి పెన్షన్ నగదును అందించారు. తన సమస్యను పరిష్కరించి, ప్రతి నెల దూరప్రాంతానికి వెళ్లే ఇబ్బందుల నుంచి ఉపశమనం కల్పించిన భూక్య రాంబాబు కు పెరికేటి లక్ష్మి కృతజ్ఞతలు తెలిపారు.

# పిల్లలపై లైంగిక నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- సీనియర్ సివిల్ జడ్జ్ కే. సురేష్
- పిల్లలకు చట్టపరమైన రక్షణలు, హక్కులు ఉన్నాయి

**కోదాడ – అక్టోబర్ 26 (సత్యనిష్ట)**
కోదాడ టాలెంట్ స్కూల్‌లో పోక్సో చట్టంపై న్యాయ అవగాహన సదస్సునిర్వహించినరు. పిల్లలపై జరుగుతున్న లైంగిక నేరాల విషయంలో విద్యార్థులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని కోదాడ కోర్టు సీనియర్ సివిల్ జడ్జ్ కే. సురేష్ పిలుపునిచ్చారు. సోమవారం జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు సురక్షిత్ బచపన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా కోదాడ లోని అశోక్ నగర్‌లో గల కే, టి, ఎస్ స్కూల్‌లో పోక్సో చట్టంపై న్యాయ అవగాహన సదస్సు జరిగింది. ?ఈ



సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన సీనియర్ సివిల్ జడ్జి సురేష్ మాట్లాడుతూ విద్యార్థులు అందరూ మంచి స్పర్శ (గుడ్ టచ్), చెడు స్పర్శ (బ్యాడ్ టచ్) లపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని సూచించారు. విద్యార్థులు క్రమ శిక్షణతో చదువు కోవాలని, ఏవైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే తల్లిదండ్రులకు లేదా ఉపాధ్యాయు లకు తెలియ జేయాలని కోరారు. పిల్లల భద్రత, వారికున్న చట్టపరమైన రక్షణలు మరియు హక్కుల గురించి విద్యార్థులకు కూలంకషంగా వివరించారు. బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గట్ల నరసింహా రావు మాట్లాడుతూ ప్రస్తుత సోషల్ మీడియా ప్రభావంతో విద్యార్థులు ఎలాంటి న్యాయ పరమైన చిక్కుల్లో పడకుండా జాగ్రత్తగా ఉండాలని పలు సూచనలు చేశారు. పాఠశాల ప్రిన్సిపల్ బాణాల కోటిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గట్ల నరసింహారావు, చిలకా రమేష్, అకడమిక్ ఇంచార్జి రాజా, ఉపాధ్యాయులు, సంబంధిత న్యాయవాదులు, న్యాయ సేవల కమిటీ సభ్యులు, ప్రభుత్వ న్యాయవాదులు, ప్యానెల్ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# రాముర్తి యాదవ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు

- నివాళులర్పించిన మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్



**సత్యనిష్ట, నిడమనూరు, అక్టోబర్ 26:** దివంగత నేత మాజీ శాసన సభ్యులు గుండెబోయిన రామ్మూర్తి యాదవ్ జయంతి సందర్భంగా నిడమనూరు మండలం, వేంపాడ్ స్టేజి వద్ద వారి విగ్రహానికి పూలమాల వేసి నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాగార్జున సాగర్ నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సకాలంలో సమాచారం అందించని అధికారులపై చర్యలు తీసుకోవాలి

- సమాచార హక్కు చట్టం దరఖాస్తుపై రాష్ట్ర కమిషనర్ దేశాల భూపాల్‌కు వినతి

**కోదాడ-అక్టోబర్ 26 (సత్యనిష్ట)**
సమాచార హక్కు చట్టం కింద అడిగిన వివరాలను సకాలంలో ఇవ్వకుండా నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు తీసు కోవాలని కోరుతూ సామాజిక కార్యకర్త ఎండీ మజహర్ రాష్ట్ర సమాచార హక్కు చట్ట కమిషనర్ దేశాల భూపాల్‌కు వినతి పత్రం అంద జేశారు. సోమవారం కోదాడకు వచ్చిన కమిషనర్ దేశాల భూపాల్‌ను ఆయన కలిసి తమ సమస్యను




విన్నవించారు. తన తాత మొహమ్మద్ మోహి నుద్దీన్ విద్యార్హత వివరాలు, అడ్మిషన్ బుక్ జిరాక్స్ ప్రతుల కోసం సూర్యాపేట జిల్లా డీఈవోకు ఆర్టీఐ దరఖాస్తు చేయగా, అధికారులు స్పందించ లేదని తెలిపారు. దీంతో సూర్యాపేట జిల్లా కలెక్టర్‌కు మొదటి అప్పీలు చేసినప్పటికీ న్యాయం జరగ లేదన్నారు. గరిడేపల్లి ఎంఈవో, హెడ్‌మాస్టర్, డీఈవో కార్యాలయ అధికారులు సమాచారం ఇవ్వడంలో విఫల మవడంతో ఏప్రిల్ 27, 2026న రాష్ట్ర సమాచార కమిషనర్‌ను ఆశ్రయించినట్లు తెలిపారు. ఈ అంశంపై స్పందించిన కమిషనర్ భూపాల్ ఫిర్యాదును పరిశీలించి బాధ్యులైన అధికారుల నుంచి వెంటనే సమాచారం ఇప్పించేలా చర్యలు తీసు కుంటామని హామీ ఇచ్చారు.

# ఘనంగా సమ్మిడి వీరారెడ్డి జయంతి వేడుకలు

**నివాళులు అర్పించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి..**



**సత్యనిష్ఠ,మిర్యాలగూడ, అక్టోబర్ 26 :** పట్టణంలోని ఎన్ఎస్పి క్యాంప్ గ్రౌండ్‌లో ఉన్న డి ఎస్ ఏ ఇండోర్ స్టేడియంలో సమ్మిడి వీరారెడ్డి జయంతి వేడుకలను క్రీడాకారులు ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకు లు చిలుకూరి బాలకృష్ణ , దేశిడి శేఖర్ రెడ్డి , క్రీడాకారులు, క్రీడాభిమానులు తదితరులు పాల్గొని స్మరించుకున్నారు.

# కొత్త కాలనీలో కరెంట్, నీటి సౌకర్యం కల్పించి ఆక్రమణల నుండి కాపాడాలి: కలెక్టర్‌కు వినతి

**నార్కెట్ పల్లి, అక్టోబర్ 27, సత్యనిష్ఠ:**
నార్కెట్ పల్లి మండలం బీరవాడి గ్రామంలో కొత్త కాలనీ వాసులకు కరెంట్, నీటి సౌకర్యం కల్పించి ఆక్రమణల నుండి కాపాడాలని కోరుతూ జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం అందజేశారు.గ్రామానికి చెందిన ముప్పిడి మోరయ్య తండ్రి ఎల్లయ్య తదితరులు అందజేసిన వినతిలో.. 20 ఏళ్ల క్రితం తమకు కొత్త ప్లాట్లు ఇచ్చారని, 15 ఏళ్ల వరకు ఎలాంటి సౌకర్యం కల్పించలేదని, గ్రామ రైతు వేదిక వద్ద ప్రయత్నం చేయగా కాలనీ వాసులందరికీ ఇళ్ల మంజూరు అయ్యాయని పేర్కొన్నారు. అప్పటి నుండి ఇప్పటి వరకు కాలనీలో కరెంట్, నీటి సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు.అందులో కొంత



ఖాళీగా ఉన్న భూమిని సర్పంచ్ ఆక్రమించి బెల్ట్ షాపు పెట్టే ప్రయత్నం చేస్తున్నారని, ఆ స్థలంలో అంబేద్కర్ భవనం నిర్మించుకుంటామని తెలిపారు. కావున ఆక్రమణలు జరగకుండా కాపాడి, కరెంట్, నీటి సౌకర్యం కల్పించి న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు: ముప్పిడి మోరయ్య, ఎల్లమ్మ, బాబురావు, రవీందర్, రాములు, కృష్ణయ్య రావు, వాగలక్ష్మి, లక్ష్మి, ముప్పిడి సాయిలు, లక్ష్మమ్మ, మల్లమ్మ తదితరులు.పాల్గొన్నారు.

## వీబీజీ రాంజీ కింద పనులు కల్పించాలి :ఎంపీడీఓ శేషగిరి శర్మ

**మిర్యాలగూడ, అక్టోబర్ 26, సత్యనిష్ఠ:** వర్షాభావం వల్ల వ్యవసాయ పనులు మందగించినందున జాబ్ కార్డుదారులకు వీబీజీ రాంజీ కింద పనులు కల్పించాలని ఎంపీడీఓ శేషగిరి శర్మ అన్నారు. జప్తి వీరప్పగూడెం, జటావత్ తండాలలో పనులను పరిశీలించి, భూగర్భ జలాల పరిరక్షణకు ఇంకుడు గుంతలు, బోరు రీఛార్జ్, కందకాల పనులు చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు అందుగుల వెంకటయ్య, రూపావత్ తులసి రామ్, ఏపీఓ ఎల్. సూరానాయక్, పంచాయతీ కార్యదర్శులు యాదగిరి, టంగుటూరి శ్రీనివాస్, క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర రైతులని ప్రభుత్వం ఆదుకోవాలి

**బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్..**



**సత్యనిష్ఠ,మిర్యాలగూడ, అక్టోబర్ 26 :** ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ఎల్ నీ వో ప్రభావంతో రైతులు తీవ్ర ఇబ్బందులలో ఉన్నారని స్థానిక బీసీ భవన్ లో బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ఎల్ ని వో ప్రభావంతో వర్షాలు పడక ప్రాజెక్టులలో నీళ్లు లేక చాలామంది రైతులు రైతులు వ్యవసాయానికి దూరంగా ఉన్న పరిస్థితి అంతో ఇంతో బోర్ల పై ఆధారపడి వ్యవసాయం సేద్యం చేసుకున్నా రైతులు తిరిగి మళ్లీ వ్యవసాయాన్ని సాగు చేయొద్దు అని ప్రభుత్వం పదే పదే చెప్పడంతో రైతులు అయోమయంలో ఉన్నారని ఆయన అన్నారు. వ్యవసాయంపై ఆధార పడి జీవనం కొనసాగిస్తున్న రైతులను ప్రభుత్వం పంటలు వెయ్యొద్దు అనడంతో రైతు కుటుంబా లలో జీవనం సాగించడం ఎలా అని తీవ్ర నిరాశలో ఉన్నారు పిల్లల చదువులకు, మరియు ఆరోగ్యాలకు, కుటుంబ పోషణకు తీవ్ర ఇబ్బందిగా మారే పరిస్థితి ఉంటుంది కాబట్టి ప్రభుత్వం ఆలోచన చేసి రైతులను ఆర్థికంగా ఆదుకో కపోతే మాత్రం చాలా మంది రైతులు ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలోమురళి యాదవ్, రాములు, పరశురాములు,రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అజ్ఞానపు చీకట్లను తొలగించిన మహనీయుడు వాల్మీకి - బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్



**హైదరాబాద్, అక్టోబర్ 27, సత్యనిష్ఠ:** అజ్ఞానపు చీకట్లను తొలగించి తన రచనల ద్వారా మానవాళికి జ్ఞాన మార్గాన్ని చూపిన మహనీయుడు మహర్షి వాల్మీకి అని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ అన్నారు.వాల్మీకి జయంతి సందర్భంగా ఆయన నివాళులు అర్పిస్తూ మాట్లాడారు. వాల్మీకి రచించిన రామాయణం ధర్మం, సత్యం, న్యాయం, త్యాగం, మానవతా విలువలను బోధించే గొప్ప ఇతిహాసమని, ఆయన జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. విద్య, జ్ఞానం, సంస్కారం ద్వారా ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని వాల్మీకి సందేశం ఇస్తుందన్నారు.వాల్మీకి ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకొని సమానత్వం, సామాజిక న్యాయం, మానవతా విలువలతో కూడిన సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.